# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>27.10.2025.</u>**

## ఇంటి దొంగ అరెస్ట్

**ఇంటిలో పనిచేస్తూ ఆ ఇంటిలోని విలువైన బంగారు వస్తువులను దొంగిలించిన మహిళ అరెస్ట్.**

**సుమారు కోటి రూపాయల విలువైన 837 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం.**

ఈ రోజు ఉదయం సూర్యారావు పేట, చిలుకు దుర్గయ్య వీది ఏరియాకు చెందిన ఫిర్యాది సూర్యారావు పేట పోలీసు స్టేషన్ కు వచ్చి తన ఇంటిలోని సుమారు 850 గ్రాముల బంగారపు వస్తువులను ఎవరో దొంగిలించారని ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్.ఆర్.పేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.

ఈ నేపథ్యంలో సదరు దొంగతనం కేసును త్వరితగతిన చేదించి నిందితులను అరెస్ట్ చేయాలని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి రాజశేఖర్ బాబు ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు, ఈస్ట్ జోన్ ఇన్ చార్జ్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్. గారి సూచనలతో సౌత్ ఏ.సి.పి. శ్రీ డి.పావన్ కుమార్ గారి పర్యవేక్షణలో సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ శ్రీ షేక్ అహ్మద్ అలీ గారు మరియు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి అక్కడ సేకరించిన ఆధారాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు మరియు పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

కొద్ది గంటల వ్యవదిలోనే సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ గారికి రాబడిన సమాచారం మేరకు ఈ రోజు మధ్యాహ్నం సమయంలో సూర్యారావు పేట, సాంబమూర్తి రోడ్డులో గతంలో ఫిర్యాది ఇంటిలో పని చేసి మానేసిన మహిళను అదుపులోనికి తీసుకుని విచారించి ఆమె వద్ద నుండి చోరీ సొత్తును స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

విచారణలో నిందితురాలు విజయవాడ మారుతి నగర్ ఏరియాకు చెందిన చీపురుపల్లి సుమలత @ లత (48 సం.) గత కొంత కాలంగా ఇళ్ళలో వంట, ఇంటి పనులు చేసుకుంటూ జీవించేది. ఈ క్రమంలో సదరు మహిళ సుమారు 02 సంవత్సరాల క్రితం తెలిసిన వారి ద్వారా సూర్యారావు పేట, చిలుకు దుర్గయ్య వీది లోని ఫిర్యాది ఇంటిలో వంట ఇంటి పనులు చేయడానికి చేరినది. ఈ క్రమంలో ఆ ఇంటిలో చాలా బంగారపు వస్తువులు ఉన్నాయని గ్రహించి ఏ విధంగానైనా ఆ బంగారు నగలను దొంగిలించాలని నిర్ణయించుకుని మొత్తం ఒక్కసారే దొంగతనం చేస్తే అనుమానం వస్తుంధని, ఇంటిలో పని ముగించుకుని ఇంటికి వెళ్ళే సమయమలో అవకాశం దొరికినప్పుడల్లా ఒకో బంగారపు వస్తువును తీసుకుని వెళ్లిపోయేది. ఈ విధంగా సదరు మహిళ ఆ ఇంటిలో నుండి సుమారు 837 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించింది. ఇంకా ఇక్కడే పని చేస్తే ఎక్కడ

అనుమానం వచ్చి దొరికిపోతాను అని భయంతో సుమారు ఆరు నెలల క్రితం తన తండ్రి చనిపోవడంతో ఆరోగ్యం బాగోలేధని ఆ ఇంటిలో పని చేయడం మానేసింది.

ఈ క్రమంలో ది.26.10.2025 తేదిన ఫిర్యాది కుటుంబం ఒక ఫంక్షన్ కు వెళ్ళుటకు బంగారు ఆభరణాలను వెతకగా కనిపించక పోవడంతో ఈ రోజు పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేసినారు. ధర్యాప్తు అధికారి సంఘటనా స్థలాన్ని పరిశీలించిన తరువాత ఎవరో తెలిసిన వారే దొంగతనం చేసినట్లు గుర్తించి అనుమానితులైన వారిని విచారించడం జరిగింది. ఈ క్రమంలో గతంలో పని చేసి మానేసిన చీపురుపల్లి సుమలత @ లతను అదుపులోనికి తీసుకుని విచారించగా దొంగతనం తానే చేసినట్లు ఒప్పుకునగా ఆమె వద్ద నుండి చోరీ కాబడిన సుమారు కోటిరూపాయల విలువైన సుమారు 837 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాదీనం చేసుకోవడం జరిగింది.

అతి తక్కువ సమయంలో కీలక ఆధారాలను సేకరించడంతోపాటు నింధితురాలిని అదుపులోనికి తీసుకుని చోరీ కాబడిన పూర్తి చోరీ సొత్తును స్వాదీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సౌత్ ఏ.సి.పి. శ్రీ డి.పావన్ కుమార్ గారిని, ఎస్.ఆర్.పేట్ ఇన్స్పెక్టర్ శ్రీ షేక్ అహ్మద్ ఆలీ గారిని వారి సిబ్బందిని పోలీస్ అధికారులు అభినధించారు.

ఈ కార్యక్రమం లో డి. సి. పి. లు శ్రీమతి కె. జి. వి. సరిత ఐ. పి. ఎస్. గారు, శ్రీ కె. తిరుమలేశ్వర రెడ్డి ఐ. పి. ఎస్. గారు, క్రైమ్ ఏ. డి. సి. పి. శ్రీ ఎం రాజారావు గారు, సౌత్ ఏ. సి. పి. శ్రీ డి. పావన్ కుమార్ గారు, ఎస్. ఆర్. పేట ఇన్స్పెక్టర్ శ్రీ అహ్మద్ ఆలీ గారు, మరియు సిబ్బంది పాల్గొన్నారు

* * *